క్లుప్తంగా

ఎమ్మెల్యేను కలిసిన ఆస్పత్రి సూపరింటెండెంట్



బాన్సువాడ: బాన్సువాడ మాతా శిశు సంరక్షణ ఆస్పత్రి సూపరింటెండెంట్‌గా వచ్చిన విజయలక్ష్మి మంగళవారం బాన్సువాడలో ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. కామారెడ్డి ఆస్పత్రి సూపరింటెండెంట్‌గా పని చేసిన విజయలక్ష్మి బాన్సువాడకు బదిలీపై వచ్చారు. బాన్సువాడలో పని చేసిన శ్రీనివాస్‌ప్రసాద్ బోధన్ ఆస్పత్రికి బదిలీపై వెళ్లారు. మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, నాయకులు ఎజాస్ తదితరులు ఉన్నారు.

55వ సారి రక్తదానం



రాజంపేట: రాజంపేట గ్రామానికి చెందిన కమ్మరి శ్రీనివాస్ 55వ సారి రక్తదానం చేసి అందరి చేత శభాష్ అనిపించుకున్నారు. మంగళవారం మైలారం గ్రామానికి చెందిన ఓ వృద్ధ మహిళకు ఎముక విరగడం వల్ల ఓ పాజిటివ్ రక్తం అవసరం కాగా కుటుంబ సభ్యులు రక్తదాతలను సంప్రదించారు. ఆయన సంబంధిత ప్రైవేటు ఆస్పత్రికి వెళ్లి ఆమెకు రక్త దానం చేశారు.

రికార్డుల పరిశీలన

రాజంపేట: రాజంపేట మండల కేంద్రంలోని పశువైద్యశాల సబ్ సెంటర్‌ను మంగళవారం తహసీల్దార్ అనిల్‌కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా సబ్‌సెంటర్‌లోని రికార్డులను ఆయన పరిశీలించారు. గ్రామాలలో కుక్కల నివారణ గురించి జూనియర్ వెటర్నరీ అధికారి రాజవీరయ్యతో చర్చించారు.

ఉచిత వైద్య శిబిరం



రాజంపేట: రాజంపేట మండల కేంద్రంలోని శారద శిశుమందిర్ పాఠశాలలో మంగళవారం రాష్ట్రీయ బాల స్వస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద శిబిరాన్ని నిర్వహించారు. విద్యార్థులకు వైద పరీక్షలు నిర్వహించి సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వ్యక్తి పరిశుభ్రత పాటించాలని సూచించారు. వైద్యులు హరీష్ గౌడ్, దివ్యభారతి, స్వప్న, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పండరీనాథ్ పాల్గొన్నారు.

ముర్రు పాలే బిడ్డకు శ్రేష్టం



సదాశివనగర్(ఎల్లారెడ్డి): ముర్రుపాలే బిడ్డకు శ్రేయస్కరమని సీహెచ్‌వో నాగరాజు సూచించారు. మంగళవారం కల్వరాల్ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఏఎస్ఎం జ్యోతి, ఎంపీవో సురేందర్ రెడ్డి, గ్రామ ప్రత్యేకాధికారి శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు.


కస్తూర్బా పాఠశాలను సందర్శించిన ఎంపీడీవో



సాక్షి ఎఫెక్ట్..

భిక్కనూరు: జంగంపల్లి గ్రామంలో ఉన్న కస్తూర్బా పాఠశాలను భిక్కనూరు ఎంపీడీవో రాజ్‌కిరణ్‌రెడ్డి మంగళవారం సందర్శించారు. 'సాక్షి' దిన పత్రికలో కస్తూర్బాలో నీటికి కటకట పేరిట ప్రచురితమైన వార్తకు ఎంపీడీవో స్పందించారు. పాఠశాలలో నీటి సమస్యను అడిగి తెలుసుకున్నారు. నీటి ఎద్దడి విషయమై తమకు లిఖితపూర్వకంగా తెలిపితే సమస్యను పరిష్కరిస్తామన్నారు. పాముల బెడద నివారణకు పాఠశాలల చుట్టుపక్కల ప్రాంతాన్ని పరిశుభ్రం చేయించాలని పాఠశాల సిబ్బందికి సూచించారు.

నియామకం



రాజంపేట: జాతీయ మానవహక్కుల కమిటీ మండల అధ్యక్షుడిగా దుబ్బని శ్రీకాంత్‌ను నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు మర్రి మహిపాల్ తెలిపారు. ఈ సందర్భంగా నియామక పత్రాన్ని దుబ్బని శ్రీకాంత్‌కు అందజేసినట్లు వెల్లడించారు.



బాన్సువాడలో.. ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాల్‌రాజ్



జిల్లా పోలీసు కార్యాలయంలో..



లింగంపేట మండల పరిషత్ కార్యాలయంలో..

ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి

తెలంగాణ సిద్ధాంత కర్త, ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని సోమవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. వివిధ సంఘాలతో పాటు అధికారులు, పలు రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు పాల్గొని ఆయన చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఏర్పాటు కోసం ఆయన చేసిన కృషిని నేతలు కొనియాడారు.

– సాక్షి నెట్‌వర్క్



బాన్సువాడలో జయశంకర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి



పేట్‌సంగెం జెడ్పీ ఉన్నత పాఠశాలలో..



సదాశివనగర్ జూనియర్ కళాశాలలో..



సౌత్‌క్యాంపస్‌లో..



రాజంపేటలో..



మాచారెడ్డిలో..



నాగుల్‌గావ్‌లో..



మద్నూర్ తహసీల్ కార్యాలయంలో..



కామారెడ్డి అర్బన్: స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో ..



ఎల్లారెడ్డి తహసీల్‌లో..

నాగిరెడ్డిపేట పీఆర్‌టీయూ నూతన కార్యవర్గం



ప్రమాణం చేయిస్తున్న జిల్లా అధ్యక్షుడు దామోదర్‌రెడ్డి



లింగంపేట కార్యవర్గ సభ్యులతో ..

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): నాగిరెడ్డిపేట మండల పీఆర్టీయూ టీఎస్ నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బి.వాసుదేవరావు, ప్రధాన కార్యదర్శిగా కే.సుకుమార్‌గౌడ్, అసోసియేట్ అధ్యక్షుడిగా ప్రసాద్, మహిళా ఉపాధ్యక్షురాలిగా జి.విజయ, సెక్రటరీగా ఎస్.వినీల్‌కుమార్‌ను ఎన్నుకున్నారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు తాము ఎల్లవేళలా ముందుంటామని నూతన కార్యవర్గ సభ్యులు పేర్కొన్నారు.

లింగంపేట కార్యవర్గం

లింగంపేట(ఎల్లారెడ్డి): లింగంపేట మండల పీఆర్‌టీయూ కార్యవర్గాన్ని సోమవారం రాత్రి ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రవీంద్ర శర్మ, ప్రధాన కార్యదర్శిగా రాజారెడ్డి, అసోసియేట్ అధ్యక్షుడిగా పర్వయ్య, వైస్‌ప్రెసిడెంట్‌గా సరస్వతి, కార్యదర్శిగా దామోదర్‌రావు, మహిళా సెక్రెటరీగా పద్మలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులతో జిల్లా అధ్యక్షుడు దామోదర్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు.

తల్లిపాలపై అవగాహన



బాన్సువాడ: అప్పుడే పుట్టిన ప్రతి బిడ్డకు తల్లి పాలు తప్పక తాగించాలని నర్సింగ్ కళాశాల విద్యార్థులు సూచించారు. మంగళవారం పట్టణంలోని పాత బాన్సువాడ గూడేంగల్లీ, మాత శిశు సంరక్షణ ఆస్పత్రిలో గర్భిణీలకు తల్లి పాలపై అవగాహన కల్పించారు. పుట్టే ప్రతి బిడ్డకు ముర్రుపాలు పట్టాలని, తల్లి పాలలో పోషక పదార్థాలు ఉంటాయని అన్నారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ విజయలక్ష్మి, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ భూలక్ష్మి, తదితరులు ఉన్నారు.

కొనసాగుతున్న 'స్వచ్ఛదనం- పచ్చదనం'



ఎల్లారెడ్డిలో మొక్కలు నాటుతున్న సీడీఎంపీ ఎస్ఈ అన్నపూర్ణ



భిక్కనూరు ప్రభుత్వ హాస్టల్‌లో ..



అర్గొండలో ..

పారిశుధ్య నిర్వహణ, పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా ప్రభుత్వం ప్రారంభించిన స్వచ్ఛదనం– పచ్చదనం కార్యక్రమం జిల్లాలో నిరాటంకంగా కొనసాగుతోంది. అధికారులు– స్థానిక నేతలు, వివిధ సంఘాలతో కలిసి కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్నారు. మొక్కలు నాటడం, వాటర్ ట్యాంకులను శుభ్రం చేయించడం, పిచ్చిమొక్కల్ని తొలగించడం, మురికి కాల్వలను శుభ్రం చేయించి ఆయిల్ బాల్స్ వేయించడం తదితర పనులు చేపట్టారు. ప్రతి ఒక్కరూ వారి ఇంటి ఆవరణలో మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచాలని అధికారులు కోరారు. అలాగే పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

– సాక్షి నెట్‌వర్క్



గాంధారిలో వాటర్ ట్యాంకు క్లోరినేషన్ చేయిస్తున్న ప్రత్యేకాధికారి బావయ్య, ఎంపీడీవో రాజేశ్వర్



కృష్ణాజివాడిలో చెత్తాచెదారం తొలగింపు



ఉప్పర్‌పల్లిలో..



బంజపల్లిలోని పశువుల నీటి తొట్టిలో..



దేవునిపల్లిలో పనులను పరిశీలిస్తున్న అధికారులు



దుర్కిలో పీర్ల చెరువును పరిశీలిస్తున్న అధికారులు

సంక్షిప్తం

మొక్కల రక్షణకు చర్యలు తీసుకోవాలి

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): నాటిన ప్రతిమొక్కను రక్షించేలా చర్యలు చేపట్టాలని కామారెడ్డి ఫారెస్ట్ డివిజన్ అధికారి(ఎఫ్‌డీవో) రామకృష్ణ సూచించారు. తాండూర్ గేట్ వద్ద ప్లాంటేషన్‌లో భాగంగా నాటిన మొక్కలను మంగళవారం ఆయన పరిశీలించారు. డిప్యూటీ ఎఫ్ఆర్‌వో రవికుమార్, సిబ్బందిఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలపై డీటీఎఫ్ హర్షం

కామారెడ్డి అర్బన్: ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీల ఆధ్వర్యంలో స్వచ్ఛత కార్యక్రమం, ఆవరణ పరిశుభ్రత పనులు చేయడానికి ప్రభుత్వం నిర్ణయించడాన్ని స్వాగతిస్తున్నామని డీటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్‌సీ.ప్రభాకర్, బి.దేవులా అన్నారు. మౌలిక వసతులను మెరుగు పరుస్తున్నందుకు హర్షం వ్యక్తం చేశారు.

టేక్రియాల్‌లో వైద్య శిబిరం

కామారెడ్డి రూరల్: కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని టేక్రియాల్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం వృద్ధాప్య వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. వైద్యులు దేవ, మల్లిక, కౌన్సిలర్ శంకర్ రావు, వైద్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

బదిలీ అయిన ఎస్‌జీటీలను వెంటనే రిలీవ్ చేయాలి

కామారెడ్డి అర్బన్: పీఆర్‌టీయూ తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షుడు జి.హర్షవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఉపాధ్యాయుల సమస్యలపై విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి, పాఠశాల విద్యా సంచాలకులకు విన్నవించినట్లు పీఆర్‌టీయూ తెలంగాణ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎ.మనోహర్‌రావు, జే.లక్ష్మీరాజంలు తెలిపారు. బదిలీ అయి విడుదల కానీ ఎస్‌జిటీలను వెంటనే రిలీవ్ చేయాలని, ప్రమోషన్లు పొందిన భాషా పండితులు, పీఈటీలలకు కామన్ డేట్ వర్తింపజేయాలని డిమాండ్ చేసినట్లు పేర్కొన్నారు.

ఆర్థిక సహాయం

కామారెడ్డి క్రైం: పట్టణంలోని హరిజనవాడకు చెందిన జనకంటి లక్ష్మీ అనే మున్సిపల్ కార్మికురాలు మంగళవారం మృతిచెందారు. ఆమె కుటుంబాన్ని మున్సిపల్‌చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ పరామర్శించి అంత్యక్రియలకు రూ.10 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మున్సిపల్ కమిషనర్ సుజాత, కౌన్సిలర్లు పాత శివక్రిష్ణమూర్తి, చాట్ల వంశీ ఉన్నారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అప్పగింత

మాచారెడ్డి: చుక్కాపూర్ గ్రామానికి చెందిన ఎర్రొల్ల రాజాగౌడ్ ఇటీవల అంగడిబజార్‌లో తన సెల్‌ఫోన్‌ను పోగొట్టుకున్నాడు. సీఈఐఆర్ ద్వారా ఫోన్‌ను గుర్తించి మంగళవారం రాజాగౌడ్‌కు అప్పగించినట్లు ఎస్సై అనిల్ తెలిపారు.

10వ వార్డులో నీటి ఎద్దడి నివారణకు చర్యలు

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): ఎల్లారెడ్డి పట్టణంలోని 10వ వార్డులో నీటి ఎద్దడి నివారణకు ఎమ్మెల్యే సూచనల మేరకు బోరు బావి తవ్వకం పనులను కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీకాంత్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు వినోద్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులున్నారు.

పలు వార్డులలో దోమల మందు పిచికారీ

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): ఎల్లారెడ్డి పట్టణంలోని పలు వార్డులలో మున్సిపల్ సిబ్బంది మంగళవారం దోమల మందును పిచికారీ చేశారు. దోమలు వృద్ధి చెందకుండా ఉండేందుకు దోమల మందును పిచికారి చేసినట్లు 9వ వార్డు కౌన్సిలర్ విజయలక్ష్మి అన్నారు. సొసైటీ వైస్ చైర్మన్ ప్రశాంత్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

దశల వారీగా గ్రామాల అభివృద్ధి

- జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు



సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

బిచ్కుంద(జుక్కల్): జుక్కల్ నియోజకవర్గం అభివృద్ధి దశలవారీగా చేసుకుందామని, ప్రజలు అన్ని విధాలుగా సహకరించాలని ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు కోరారు. మంగళవారం ఫత్లాపూర్‌లో ఎస్‌డీఎఫ్ నిధులతో చేపడుతున్న సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల గ్రామాలలో అభివృద్ధి కుంటుపడిందని, వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. స్వచ్ఛదనం– పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా వ్యవహరించి మొక్కలు నాటి పచ్చదనం పెంపొందించడానికి కృషి చేయాలని కోరారు. ఏఎంసీ మాజీ చైర్మన్ నాగ్‌నాథ్ పటేల్, నాయకులు విఠల్‌రెడ్డి, గంగాధర్, మహ్మద్ అజీం పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధితో బాధితులకు భరోసా

నిజాంసాగర్(జుక్కల్): ఆపత్కాలంలో ఉన్న రోగులకు సీఎం సహాయం కొండంత భరోసాగా నిలుస్తుందని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు అన్నారు. మంగళవారం జుక్కల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 64 మంది బాధితులకు రూ.34 లక్షల విలువైన సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాయకులు, కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినా తనకు ఫోన్ ద్వారా తెలియజేస్తే ఆదుకుంటానని చెప్పారు.

విద్యార్థినులకు షీటీమ్‌పై అవగాహన



భిక్కనూరు: కాచాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో మంగళవారం షీటీమ్‌పై అవగాహన కల్పించారు. ప్రతి విద్యార్థి 'టి–సేఫ్' యాప్‌ను ప్లే స్టోర్ నుంచి ఇన్‌స్టాల్ చేసుకోవాలని ఎస్సై సాయికుమార్ సూచించారు. సైబర్ నేరగాళ్లు రోజుకో విధంగా తమ పద్ధతులను మార్చుకుని ప్రజలను మోసం చేస్తున్నారని, ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సైబర్ నేరాలకు సంబంధించి టోల్ ఫ్రీ నెంబర్ 1930కి కాల్ చేసి సమస్య గురించి ఫిర్యాదు చేయవచ్చన్నారు. కానిస్టేబుల్ నరేందర్‌రెడ్డి, ఏహెచ్‌టీయూ రాజేందర్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

బీజేపీ నేత సుష్మాస్వరాజ్‌కు ఘన నివాళులు



బాన్సువాడ: బీజేపీ నాయకురాలు సుష్మాస్వరాజ్ వర్ధంతిని మంగళవారం బాన్సువాడలో బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. బీజేపీ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. తెలంగాణ ఏర్పాటుకు పార్లమెంటులో సహకరించిన సుష్మాస్వరాజ్‌కు తెలంగాణ ప్రాంత ప్రజలు రుణపడి ఉండాలని గుర్తు చేశారు. బీజేపీ నాయకులు శంకర్‌గౌడ్, పాశం భాస్కర్‌రెడ్డి, కోనాల గంగారెడ్డి, గోపాల్, అనీల్, అంజయ్య, రామకృష్ణ, వెంకట్ తదితరులు ఉన్నారు.

'ఎస్సీ వర్గీకరణతో దళితులను విడదీస్తున్నారు'



ఆర్డీవోకు వినతిపత్రం అందజేస్తున్న సమితి నేతలు

కామారెడ్డి రూరల్: మాల, మాదిగలను వర్గీకరణ పేరిట విడదీసి మళ్లీ దొరల పాలన తీసుకురావాలని ప్రభుత్వాలు కుట్రలు పన్నుతున్నాయని మాల మహానాడు, ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు ఆరోపించారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ వారం రోజుల నుంచి వివిధ రకాలుగా నిరసనలు తెలుపుతున్నామన్నారు. అన్ని పార్టీలు మా దగ్గర ఓట్లు దండుకుని మాకు ఉన్న బాధని అర్థం చేసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కోర్టు తీర్పును వెనక్కు తీసుకోకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని నాయకులు హెచ్చరించారు. ఈ సందర్భంగా కామారెడ్డి ఆర్డీవోకు వినతి పత్రం సమర్పించారు. నేతలు మీసాల సత్యం, రాజలింగం, ఎడ్ల రాజు, సుతారి సుధాకర్, తలారి బాలరాజ్, కంకణాల రమేష్, పెరుమాళ్ల రాజనర్సింలు, గోనుగోపుల లింగం, తదితరులు పాల్గొన్నారు.

ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలి



కామారెడ్డి క్రైం: మున్సిపల్ పరిధిలో ఇంటి యజమానులు తమ ఇంటి ఆవరణలో ఇంకుడు గుంతలను తవ్వుకోవాలని టీపీవో గిరిధర్ కోరారు. మంగళవారం ఆయన జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్, ఆర్డీవో కార్యాలయాల ముందు ఇంకుడు గుంతలను తవ్వించారు. భూగర్భ జలాలు పెంపునకు ఈ ఇంకుడు గుంతలు చాలా ప్రధానమైనవని తెలిపారు. ఈ మేరకు పట్టణంలోని ప్రతి ప్రభుత్వం కార్యాలయాలు, మున్సిపల్ ఓపెన్ స్థలాలలో ఇంకుడు గుంతలను తవ్విస్తున్నామని తెలిపారు.

ఆర్టీసీ బస్సు పునఃప్రారంభంపై గ్రామస్తుల హర్షం



రాజంపేట: ఆరేపల్లి గ్రామానికి ఆర్టీసీ బస్సు పునఃప్రారంభించడంపై కాలేజీ విద్యార్థులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. 12 సంవత్సరాలుగా ఆరేపల్లి గ్రామానికి బస్సు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నామని, జిల్లా కేంద్రానికి చదువుకోడానికి వెళ్లాలంటే కిలో మీటర్లు నడుచుకుంటూ వెళ్లేవాళ్లమని విద్యార్థులు తెలిపారు. తమ గ్రామానికి ఆర్టీసీ బస్సు పునఃప్రారంభించడంతో కామారెడ్డి డిపో మేనేజర్‌కి కాలేజీ విద్యార్థులు, గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

గ్రామాల్లో బీజేపీని బలోపేతం చేయాలి

- బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ రావు



పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న రవీందర్‌రావు

రామారెడ్డి: మండలంలోని అన్ని గ్రామాలలో బీజేపీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ రావు పిలుపునిచ్చారు. మంగళవారం ఉప్పల్‌వాయిలో మండల కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రవీందర్‌రావు మాట్లాడుతూ.. అర్హత ఉన్న రైతులకు రుణమాఫీ కాక వ్యవసాయ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని, రుణమాఫీ కాని రైతులను గుర్తించాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించి గ్రామ పరిపాలన కుంటు పడకుండా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల అధ్యక్షుడు కమ్మరి ఈశ్వర్, ఎల్లారెడ్డి కన్వీనర్ లింగారావు, తదితరులు పాల్గొన్నారు.